

www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 21 ఫిబ్రవరి 2023
5
అన్నమయ్య



రసవత్తరంగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని అత్తిరాలలో శ్రీ కామాక్షి సహిత త్రేతేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ చైర్మన్ వి.వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున్‌రెడ్డి హాజరై టెంకాయను కొట్టి బండలాగుడు పోటిలను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా

స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిఆర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి పి.రామసుబ్బారెడ్డి పేరు ఖాయమైంది. సోమవారం తాడేపల్లిలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసిపి తరుపున పోటీ చేయనున్న 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. జమ్మలమడుగుకు చెందిన మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి పేరు చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్ల ప్రకటన అనంతరం రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యే మూలే సుధీర్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. మాజీ మంత్రి పిఆర్‌ను స్థానిక సంస్థల అభ్యర్థిగా



సిఎం జగన్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇస్తున్న పిఆర్

ప్రకటించిన నేపథ్యంలో వైసిపికి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులే మెజార్టీకి మించి ఉన్నారు. ప్రతిపక్ష టిడిపి స్థానిక సంస్థల అభ్యర్థిత్వానికి ఎవరి పేరును ప్రకటించకపోవడంతో పిఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2014 ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో హైటెన్షన్ వాతావరణం ఏర్పడిన సంగతి తెలిసిందే. అప్పటి అధికార టిడిపి జిల్లాలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను చాపర్ల సహాయంతో పాండిచ్చేరి వంటి ప్రాంతాలకు తరలించడం, శిక్షణ ఇవ్వడం తెలిసిందే. అనంతర ఎన్నికల్లో గెలుపొందడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం దిశగా సాగుతోంది. అధికార వైసిపిలో ప్రత్యర్థుల మధ్య సయోధ్య నెలకొన్న నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆధిపత్య, వెన్నుపోటు రాజకీయాలకు తెరపడినట్లేననే వాదన వినిపిస్తోంది.

స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు : కలెక్టర్



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

స్పందన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ గిరీష అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అర్జీదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీదారులకు అర్థమయ్యే విధంగా పరిష్కార నివేదిక పంపాలని పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను శనివారం లోపల క్లియర్ అయ్యేటట్లు చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యోగికీ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేసిందని ఉద్యోగులందరూ ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని తప్పకుండా నూరు శాతం ముఖ ఆధారిత హాజరు వేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప

మత్తుకు బానిసైతే భవిష్యత్తు నాశనం : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

యువత మత్తుకు బానిసైతే భవిష్యత్తు నాశనం అవుతుందని డిఎస్‌పి కె.కేశప్ప తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు వాటి వల్ల జరిగే అనర్థాలు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశలో ఎలాంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లితండ్రులు కలలు కన్న బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. మదనపల్లి టూ టౌన్ సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ యువత తమ విలువైన బంగారు భవిష్యత్తును ఎవరు తమ చేజేతులా నాశనం చేసుకోరాదని సూచించారు. మదనపల్లి తాలూకా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పడే కష్టాలను విద్యార్థులు గుర్తించుకొని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలి'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కమిటీ పేరుతో కాలయాపన చేయడం సమంజసం కాదని విఆర్‌ఎస్‌ఎస్ (వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి) నియోజకవర్గం అధ్యక్షులు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం శామ్యూల్స్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిటీ త్వరగా నివేదికను అందజేసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విఆర్‌ఎస్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్ర సందరరేగా వాల్మీకులు ఇచ్చినటువంటి వినతులను పూర్తిగా అధ్యయనం చేసి వాల్మీకులు పోగొట్టుకున్నటువంటి ఎస్టీ రిజర్వేషన్లు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ బిల్లును పెట్టి ఆమోదించి కేంద్రాన్ని ఒప్పించి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. వాల్మీకులకు ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో గత ఏడాది అక్టోబర్ 19వ తేదీన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్స్ ఆనంద్ కుమార్ ఏకసభ్య కమిటీని నియమించారన్నారు. ఈ కమిటీ 3 నెలల కాల వ్యవధిలో నివేదికను పూర్తిచేసి ఇవ్వాలని పేర్కొన్నారు. శామ్యూల్స్ ఆనంద్ కుమార్‌కు ఇచ్చిన సమయం ఈ ఏడాది జనవరి 18వ తేదీకి పూర్తయిందన్నారు. వాల్మీకులు ఎస్టీల జాబితాలో చేర్చే అంశంలో కాలయాపన చేయకుండా ఏకసభ్య కమిషన్ తమ నివేదికని త్వరగా పూర్తి చేసి తమకు న్యాయం చేసి,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విఆర్‌ఎస్‌ఎస్ నాయకులు కొత్తవుడుం శంకర, సద్దల జయసింహ, వలసల మంజు, గాది భాస్కర, మునగమాను రెడ్డి శేఖర్, బొంత సోమశేఖర్, అరవ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విఆర్‌ఎస్‌ఎస్ నాయకులు



కుమారస్వామిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మానవతా విలువలు పెంపొందాలి

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, మాతృభక్తి, మానవతా విలువలు పెంపొందాలని వాత్సల్య భారతి సంస్థ గౌరవాధ్యక్షులు మల్లుబట్ల కుమారస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'విద్యార్థులు-దేశభక్తి, మాతృభక్తి' అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తీ తన బాధ్యతను అంకిత భావంతో నిర్వర్తించడమే దేశభక్తి కలిగి ఉండడం అన్నారు. ప్రస్తుత సమాజంలో కుటుంబ వ్యవస్థ, మనుషుల విలువలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. మానవతా విలువలు మరుగునపడి వస్తువుల వ్యామోహం పెరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో మానవీయ విలువలు పెంపొందాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ జాయింట్ సెక్రెటరీ సిద్ధాంతి అరిందం కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. కృషి, పట్టుదల కలిగి ఉండి అనుకున్న లక్ష్యసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. సమయపాలన, క్రమశిక్షణ పాటిస్తూ జీవన విలువలు పెంపొందించుకోవాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుదల కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్. చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయినిలు ఉమాదేవి, సుజాత, నాగరాణి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందచేసిన ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన జి.సుబ్బారాయుడు (బార్బర్-5623) కుటుంబానికి ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. పోలీసు వితరణ నిధి నుండి ఈ ఆర్థిక సాయం అందచేశారు. జి.సుబ్బారాయుడు సతీమణి జి.సుభాషినికి ఆర్థిక సాయం అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ మరణించిన కానిస్టేబుల్ సుబ్బరాయుడు కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు.



మృతి చెందిన కానిస్టేబుల్ సతీమణికి చెక్కును అందజేస్తున్న ఎస్‌పి

'ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి'

ప్రజాశక్తి- రాయచోటి

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. సోమవారం విజయవాడ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ ప్రపోజల్ పెండింగ్ లేకుండా త్వరగా పంపించాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ క్లెయిమ్స్, ఎఇఆర్ఒ, ఇఆర్ఒల వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఫారం 7, టీచర్స్ ఫారం 8 పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలి అన్నారు. కౌంటింగ్ సెంటర్స్, బ్యాలెట్ బాక్సులు, ప్రింటింగ్ బ్యాలెట్ పేపర్స్ అన్ని సిద్ధం చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎంసిసి టీం ఎన్నికల ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలని కలెక్టర్ గిరీష్ పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టభద్రుల, ఉపాధ్యాయుల క్లెయిమ్స్ డిస్పోజల్ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎంసిసి టీంలు పటిష్టంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. మండల స్థాయి ఎంసీసీ టీములు నివేదికలను ఎప్పటికప్పుడూ అందించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గిరీష

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది : ఆర్ఆర్



ఇదేంఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతోందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెమ్మడపల్లె పంచాయితీ, గరుగుపల్లెలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చ బండ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు సక్రమంగా లేవని, డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉన్నాయని చెప్పారు. ఎక్కడ చెత్త అక్కడే ఉందని, దీంతో దోమలు అధికమై ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని వాపోయారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్‌ఛార్జీలతో అల్లాడిపోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పేదలు సుఖంగా జీవించాలనే లక్ష్యంతో చంద్రబాబునాయుడు గతంలో సరుకుల ధరలు పెంచకుండా, బ్లాక్ మార్కెట్ తరలించకుండా కట్టడి చేశారన్నారు. రాష్ట్రానికి మిగులు విద్యుత్ అందించి విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలపై భారం మోపలేదన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, అవినీతి అరాచక పాలన పోవాలన్నా, ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ పల్లపు వాసు, మాజీ జడ్‌పిటిసి రామచంద్ర, మాజీ సర్పంచ్‌లు ఓర్చు వాసు, బసయ్య, నాగేశ్వర, రవిశంకర్, పల్లె నాగేంద్ర బాబు, మల్‌రెడ్డి, సుబ్బరాజు, వెంకటేశ్వర్లు, రామ్మోహన్, నాగేంద్రబాబు, నాగార్జున, హరిశంకర్, అంజినేయులు, రమేష్, రమణ, మణికంఠబాబు, నాగేశ్వరయ్య పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను ప్రజలు నమ్మరు :'చింతల'

వాల్మీకిపురం: ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు దగాకోరు రాజకీయాలను, కొడుకు నారా లోకేష్ పాదయాత్రను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిఎ.మహల్‌లో గృహసారథులు, కన్వీనర్లకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తమ వాలంటీర్లతో కలసి ప్రతి గడప దగ్గరకు వెళ్లి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకోవాలన్నారు. ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు భారతదేశంలో ఉన్న ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టలేదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, జడ్‌పిటిసి నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, ఎఎంసి చైర్మన్ రవినాయక్, వైస్ ఎంపిపిలు వెంకట్రమణ, కిరణ్ కుమార్, నాయకులు నీళ్లభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీమ్, నరసింహులు, ఆనంద, రాయుడు, రవి, సైపుల్లా, రాజేష్, లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లంకి నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



అర్జీదారులకు అన్నం వడ్డిస్తున్న నాయకులు

ఆకలి తీర్చడం ఆనందదాయకం : ఎమ్మెల్యే

రాయచోటి టౌన్ : కలెక్టరేట్ వద్ద అర్జీదారులకు, ప్రజలకు ఆకలి తీరుస్తుండడం ఆనందదాయకమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వైసిపి నాయకులు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కేంద్రాన్ని ఆయన సందర్శించి అర్జీదా రులుకు, ప్రజలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జిల్లా నలుమూల నుంచి గ్రీవెన్ సెల్ రోజున పేదలు కలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయాలకు వస్తుంటారని, భోజనాలకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అన్నదానం పదివారాలుగా కొనసాగడం సంతోషకరమన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నదాన కార్యక్రమానికి కొంతమంది దాతలు ముందుకు వస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్, గాలివీడు వైస్ ఎంపిపి యదుభూషన్‌రెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, సలీం, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, మహేష్ రెడ్డి, గంగిరెడ్డి, జావీద్, అమీర్, కొత్తపల్లె ఇంతియాజ్ పాల్గొన్నారు.

'సీమ'కే తలమానికం గంగమ్మ జాతర

నేడు, రేపు జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లె

అత్యంత ప్రసిద్ధి గాంచిన అనం తపురం గంగమ్మ జాతర రాయలసీమలోకే తల మానికం. లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో ఈ నెల 21, 22వ తేదీల్లో నిర్వహించే గంగమ్మ జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ జాతరకు రాయలసీమ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మహాశివరాత్రి రెండో రోజు నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అమ్మ వారికి పుట్టినిల్లుగా భావించే కస్తూరిరాజుగారిపల్లె పంచాయతీలోని నుంచి చాగల్లు నుంచి గంగమ్మ విగ్రహాన్ని మర్రిచెట్టు, చౌటపల్లి మీదుగా జాతర జరిగే ప్రాంతానికి అధిక సంఖ్యలో భక్తులు ఊరేగింపుగా తీసుకువస్తారు. అనంతపురం గంగమ్మ దేవాలయానికి ఉత్సవ విగ్రహం రాగానే గుడి ముందర అమ్మవారికి బోనాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండు రోజులు జాతరకు వచ్చిన భక్తులకు అన్నదానం, ఉచిత తాగునీరు తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు మైలు తిరుణాల సాయంత్రం గంగమ్మ ఉత్సవ విగ్రహాన్ని చేర్చడంలో తిరుణాల పరిసమా ప్తమవుతుంది. ప్రతి ఏడాది మాఘమాసం, సుద్య పాడ్యమి నాటి నుంచి పాల్గున మాసం శుద్ధ విదియ వరకు జాతర కార్యక్రమాలు నిర్వహిస్తారు. గంగమ్మ ఆజ్ఞా నుసారం బుడ్డారెడ్డి వంశస్థుల పిలిపించి బాధ్యతలను అప్పగించి అప్పటి నుంచి జాతర అంగరంగ వైభవంగా జరిపించడం ఆనవాయితీగా మారింది. గంగమ్మ జాతర జరిగే ప్రాంతానికి భక్తులు చేరుకోవడానికి రోడ్డు మార్గం ద్వారా నాలుగు దారులలో భక్తులు రావచ్చు. కడప నుంచి రామాపురం ద్వారా కర్నూల్, చిత్తూరు జాతీయ రహదారిలోని కొండపల్లి నుంచి రాయచోటి, వేంపల్లి రహదారిలోని మర్రిచెట్టు నుంచి లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని మండల కార్యాలయం నుంచి గంగ జాతరకు భక్తులు రావచ్చని ఆలయ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం చాగలగుట్టపల్లెలోని అమ్మవారు జాగారం ఉంటుంది. బుధవారం నిండు తిరుణాల అమ్మ వారికి శిధిలం సిద్ధిపూజ సిరిమాను తిరగడం సర్వదర్శనం ఉంటుంది. బోనాలు, చాందిని బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయి. ఆ తర్వాత మైలు తిరుణాల ఊరేగింపు స్నానాలతో అభిషేకంలతో తిరుణాల ముగుస్తుంది. గంగమ్మ జాతరలో 21వ తేదీ రాత్రి మంగళవారం జబర్దస్త్ బృందం, లక్ష్మి నాట్యమండలి వారి నృత్య ప్రదర్శనలు, రేలారే రేలా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.



అనంతపురం గంగమ్మ దేవాలయం (ఇన్‌సెట్‌లో) గంగమ్మ మూలవిరాట్

500 మంది పోలీసులు : గంగమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 500 మంది పోలీసులను నియమించారు. ఏడుగురు ఐలు, 25 మంది ఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులు, హోంగార్డులను నియమించినట్లు సిఐ వరప్రసాద్ తెలిపారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.

బండలాగుడు పోటీలు : ప్రతి సంవత్సరం జాతరలో నిండు తిరుణాల రోజున ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఎడ్లకు మొదటి బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.40 వేలు, తృతీయ బహుమతిగా రూ.30 వేలు, చతుర్థ బహుమతిగా రూ.20 వేలు, 5వ బహుమతి రూ.10 వేల చొప్పున ప్రదానం చేస్తారు. ఈ బండలాగుడు పోటీల్లో ఎవరైనా పాల్గొనవచ్చని కార్యనిర్వాహకులు తెలిపారు

అన్ని ఏర్పాట్లు చేశాం

రాయలసీమ అత్యంత ప్రసిద్ధి గాంచిన గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. భక్తులకు తాగునీరు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేశాం. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయించాం.

- సామల నరసింహారెడ్డి, ఆలయ చైర్మన్.





విరాళాన్ని అందజేస్తున్న లక్ష్మీనరసమ్మ

శ్రీసౌమ్యనాథ సేవా ట్రస్టుకు రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-నందలూరు

జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ నిత్యాన్నదానానికి తిరుపతి ఎలైట్ ఆస్పత్రి అధినేత డాక్టర్ బాలసుబ్రమణ్యం తండ్రిగారైన కీర్తిశేషులు ఆవుల సుబ్బయ్య జ్ఞాపకార్థం తల్లి లక్ష్మీనరసమ్మ ద్వారా రూ.50,116 ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దుల సుబ్బరాయుడు, కోశాధికారి చక్రాల రామసుబ్బయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, జంగంశెట్టి వెంకటసుబ్బయ్య, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం అత్తిరాలలో శ్రీ కామాక్షి సహిత త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన రథంపై స్వామి వారు, అమ్మవార్లను వేలాది భక్తజన సమూహం మధ్య ఊరేగించారు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అత్యంత వైభవోపేతమైన కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గత మూడు రోజుల నుండి బ్రహ్మోత్సవాలలో కిక్కిరిసేలా భక్తజనం హాజరవుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలతో పాటు పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సమన్వయంగా బ్రహ్మోత్సవాలను కట్టుదిట్టమైన భద్రత చర్యలతో, భక్తులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలతో కనులవిందుగా, ఘనంగా నిర్వహిస్తున్నారు.

పాఠశాలలో ఎంఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఇఒ

మండలంలోని అగ్రహారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి రాజగోపాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల ప్రణాళికలను, తగు రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకొని ఉండాలన్నారు. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు తగు రికార్డులు సక్రమంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని వివరించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులు జావిద్ భాష, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న స్కౌట్ విద్యార్థులు

స్కౌట్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-కురబలకోట

హర్యానా రాష్ట్రంలోని గద్పురి పాల్వాల్ జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ యూత్ అడ్వెంచర్ కార్యాలయంలో జరిగిన గోల్డెన్ యారో అవార్డు ర్యాలీలో తెలుగు విద్యార్థులు పాల్గొన్నట్లు కబ్ మాస్టర్స్ సిద్దారెడ్డి, సుబ్బారెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మండలంలోని దిగువ చెన్నమర్రికి చెందిన బి.చరిత్ర రెడ్డి, బి.కార్తీక్, నార్లపల్లి నుంచి భువనేష్ కుమార్‌రెడ్డి, మదనపల్లి బాబునగర్ నుంచి నవీన్‌కుమార్, వాయల్పాడు మండలం పారంపల్లి నుంచి శ్రీనివాసులు, అభిషేక్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. శిక్షకులు చంద్రశేఖర్, రవీంద్రారెడ్డిలు విద్యార్థులకు సహకారం అందించారని దచీశీఅవగన్నారు. కార్యక్రమానికి సహకరించిన డిఇఒ రాఘవరెడ్డి, స్కౌట్ సెక్రటరీ నరసింహారెడ్డి ఎంఇఒ ద్వారకానాథ్‌లు ధన్యవాదాలు తెలిపారు.

'ఉపాధి' బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి - చాపాడు



సిద్దారెడ్డిపల్లె వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

మండలంలోని ఉపాధి హామీలో పనులు చేపట్టిన ప్రదేశాల్లో వివరాలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. పని జరిగిన గ్రామ పంచాయతీ, చేపట్టిన పనులు, విలువ, మొత్తం కూలీల సంఖ్య, జాబ్ కార్డుదారుల వివరాలు వంటి వాటిని సూచిస్తూ రాతి బండలపై రాయించారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లో ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. గతేడాది ఆగస్టులో వీటిని సిద్ధం చేసినప్పటికీ ప్రస్తుతం సామాజిక తనిఖీ చేపడుతున్న నేపథ్యంలో పని ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు.

రోడ్డు, నివాసాల మధ్య చెత్త



రోడ్లపైనే చెత్త.. అక్కడే కాల్చివేత

పజాశక్తి - ఎర్రగుంట్ల

మండలంలోని పోట్లదుర్తి గ్రామంలో రోడ్డు, నివాసాల మధ్య పేరుకుపోయిన చెత్త పేరుకుపోయి ఉంది. ఆ ప్రాంతవాసులు అపరిశుభ్రంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. డస్ట్‌బిన్లు లేకపోవడంతో ఇళ్లలోని చెత్తను రోడ్డు పక్కన వేస్తున్నారు. అది రోజుల తరబడి అక్కడే ఉండడంతో కుళ్లి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రొద్దుటూరు-ఎర్రగుంట్ల ప్రధాన రహదారి కావడంతో రోజూ వందల వాహనదారులు ఆ రోడ్డు గుండా ప్రయాణిస్తూ ఉంటాయి. ప్రయాణికులు ఆ ప్రాంత సరిహద్దు నుండే దుర్వాసన రావడంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. చెత్త కారణంగా అక్కడున్న కాలువలు పూర్తిగా పూడినవి. దీంతో గ్రామంలోని వృథా నీరు కాలువల వెంబడి వెళ్లలేక రోడ్లపైనే ప్రవహిస్తోంది. అంతేకాకుండా ఇళ్ల మధ్యలో కంపచెట్లు గుబురుగా పెరగడంతో విష పురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు హడలిపోతున్నారు. పక్కనే ప్రభుత్వ బాలుర వసతి గృహం ఉంది. అక్కడ వేసిన చెత్తను అక్కడే కాల్చుతున్నారు. దీంతో వచ్చే పొగ వల్ల ఆ రహదారిన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పొగ వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. దోమల బెడద ఎక్కువైందని, రోగాల పాలవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ ఒక్క చోటే కాకుండా గ్రామంలో అక్కడక్కడ ఇదే పరిస్థితి కనపడుతోంది. ఇంటి పన్ను పేరుతో వందల రూపాయలు వసూలు చేస్తున్నారే కానీ.. చెత్తను మాత్రం తీసివేసే పరిస్థితుల్లో అధికారులు లేరని గ్రామస్తులు అగ్రహిస్తున్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్‌ను వివరణ కోరగా శానిటేషన్ విభాగంలో కార్మికులు తక్కువగా ఉన్న కారణంగా కొద్ది రోజులు అక్కడే చెత్త వేసిన మాట వాస్తవమేనని, ప్రస్తుతం ఆ సమస్య లేకపోవడంతో బయటకు తరలిస్తున్నామని తెలిపారు.

తారకరత్న మృతి తీరని లోటు : 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సినీ నటుడు నందమూరి తారకరత్న మృతి పార్టీకి తీరని లోటని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదు నగరంలో ఫిల్మ్ ఛాంబర్‌లో గల నందమూరి తారకరత్న పార్థివ దేహానికి పూలమాలతో బత్యాల ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తారతరత్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో రాయచోటి మాజీ శాసనసభ్యులు ద్వారకానాథ్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. **చిన్నమండెం :** తారకరత్న అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్, దేవుడిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జున, తెలుగు యువత నాయకులు రాంప్రసాద్ నాయుడు, రాజంపేట బిసి సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప అన్నారు. తారకరత్న చిత్రపటానికి నివాళులర్పించారు. **రాజంపేట అర్బన్ :** తారకరత్న మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎన్నారై టిడిపి అధ్యక్షులు కువైట్ అక్కిలి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి మారోతు మల్లిఖార్జున అన్నారు. ఆదివారం కువైట్‌లో ఓమరియా గార్డెన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్నారై కువైట్ టిడిపి నాయకులు సుబ్బరాయుడు, పిడికిట శ్రీనివాస్ చౌదరి, శంకర్ యాదవ్, బీసీ నాయకులు కొలపనేని రమేష్, ముస్తా ఖాన్, శ్రీనివాసులు, తేజ రామ్, వేణు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-ములకలచెరువు

గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నీటి బిల్లులు చెల్లించాలని స్పందన కార్యక్రమంలో ఎంపిడిఒకు పలువురు ఫిర్యాదు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో నీటి సరఫరా లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించారు. ఒక్కో గుత్తేదారునికి రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలు వరకు బిల్లులు రావాల్సి ఉందని వాపోయారు. మండలం మొత్తం కోటి రూపాయలకు వరకు బిల్లులు రావాల్సి ఉందని తెలిపారు. ఒక్కో గ్రామంలో ఒకరిద్దరు పెండింగ్ బిల్లుల బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో రమణారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నాగయ్య, రెడ్డెప్పలు ఉన్నారు.

ముడుపులవేములలో ఎల్లమ్మ జాతర

ప్రజాశక్తి-పీలేరు

మండలంలోని ముడుపులవేములలో ఓదేటిఎల్లమ్మ జాతర వైభవంగా జరిగింది. సోమవారం ఎల్లమ్మగుడి దగ్గర వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి వీధి నాటక ప్రదర్శన కూడా జరిపారు. విద్యుత్ దీపాలుతో అలంకరించిన చాందినీ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఊరేగింపులో జానపద రూపాలైన చెక్కభజన, పిల్లనగ్రోవు వాయిద్యాలు, డ్రమ్ములు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దిగువ ఎల్లంపల్లి గుడి నుండి ముడుపులవేముల పెద్దపల్లికి ఊరేగింపు చేశారు. పూజారి కృష్ణ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంచూరి రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రాజశేఖర్, మల్లికార్జున, న్యాయవాది మల్లికార్జున, ద్వారకనాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శివ, మదన, నరసింహులు, ముడుపులవేముల దిగువ ఎల్లంపల్లి, ముడుపులవేముల, పెద్దపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.1.40 లక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని తవళం గ్రామంలో ఉన్న నేల మల్లేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం దేవాదాయ శాఖాధికారి రవి కుమార్, ఆలయ ఇఒ మంజుల పర్యవేక్షణలో ఆలయ తాత్కాలిక కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మంజుల మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ అనంతరం ఆలయ హుండీని లెక్కించినట్లు తెలిపారు. హుండీ ద్వారా రూ.1.40 లక్షలు ఆదాయం ఆలయానికి వచ్చిందని అన్నారు. ఈ మొత్తాన్ని వాల్మీకిపురం, ఇండియన్ బ్యాంక్ జమచేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి ఇన్‌ఛార్జ ఆర్ఎ.రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆలయ తాత్కాలిక కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ, శంకర, గంగాధర, రవి, రవీంద్ర, సర్పంచ్ రెడ్డప్ప, చిన్న రెడ్డప్ప, ఆలయ అర్చకులు శంకర శర్మ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి : ఓఎస్‌డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణంలో నిర్మిస్తున్న ఇళ్ల ర్మాణాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానికంగా నిర్మిస్తున్న జగనన్న లేఅవుట్ కాలనీని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నిర్ణీత సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం అయినందున రాష్ట్రంలోనే ఈ కాలనీ ఆదర్శంగా రూపొందించాలన్నారు. నిర్మాణ పనులు ఏ దశలో ఎన్ని ఉన్నాయనే విషయాలను హౌసింగ్ ఎఇ సంజీవరాయుడుని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం పెండింగ్ బకాయిలను సమయానికి చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వార్డ్ ఏమ్యూనిటీ సెక్రటరీలు, కాంట్రాక్టర్లు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఐక్యంగా పనిచేద్దాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పురపాలక అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి మరెన్నో అవార్డులు తీసుకోవద్దామని పురపాలక కమిషనర్ వివి నరసింహారెడ్డి కోరారు. మునిసిపల్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన సచి వాలయం ప్లానింగ్, అమెనిటీ, శానిటేషన్ సెక్ర టరీలతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా ఇంజనీరింగ్ వారు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం, ఇంటి నిర్మాణ వ్యర్థాల తరలింపు, నీటి సరఫరా, నీటి పైప్‌లైన్ లీకేజీ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మునిసిపల్ డిఇ సుభాష్ చంద్రబోస్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

23 వరకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు అవకాశం

ప్రజాశక్తి - చాపాడు

పట్టభద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారికి ఈనెల 23 వరకు అవకాశం ఉందని తహశీల్దార్ సుభాని తెలిపారు. మండల పరిధిలోని అర్హులైన వారు ఆన్‌లైన్‌లో కానీ, కార్యాలయంలో గాని అందజేసి ఓటు పొందాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ ఎంపిటిసి మృతికి 'రెడ్యం' సంతాపం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని సి.కొత్తపేటకు చెందిన మాజీ ఎంపిటిసి ఉప్పటూరు చిన్న మాలకొండయ్య (86) మృతికి సోమవారం టిడిపి సీనియర్ నాయ కులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి సంతాపం తెలిపారు. చిన్న మాల కొండయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిటిసిగా చిన్న మాలకొండయ్య అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు.

ఇంజినీరింగ్ ఫలితాల్లో సిబిఐటి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చాపాడు

జెఎన్‌టియు అనంతపురం వారు ఇటీవల విడుదల చేసిన ఇంజనీరింగ్ చివరి సంవత్సరం మొదటి సెమిస్టరు పరీక్షా ఫలితాల్లో సిబిఐటి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించారు. అందులో సివిల్ విభాగానికి చెందిన టి.కె.ధరణి-90.53శాతం, యస్.ఈ.షాహిద్ అఫ్రిద్ 84, యం.అజిత్ 83.33, ఈఈఈ విభాగానికి చెందిన వి.దివ్యశ్రీ 83.33, సి.దివ్యశ్రీ 83.07, యన్.జయశ్రీ 82.40, మెకానికల్ విభాగానికి చెందిన యస్.మహమ్మద్ జాఫర్ అలీ 83.18, బి.వెంకటచైతన్యరెడ్డి 81.18, యన్.వెంకట సాయికుమార్ 81.06, ఇసిఇ విభాగానికి చెందిన ఇ.సైరాభాను 87.33శాతం, కె.వెంకటశివ 84.93, వై.నందిని 84.93, సియస్‌ఇ విభాగానికి చెందిన ఎ.శ్రీవిద్య 85.33, వై.వాసవి 84.27, వి.సౌమ్య 84.13శాతం మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సకాలంలో వాహనాల పన్నులు చెల్లించండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో లారీలకు సంబంధించిన పన్నులు తప్పనిసరిగా చెల్లించాలని ఎంవిఐ బి.వెంకట ప్రసాద్ కోరారు. సోమవారం ఆయన ముద్దనూరు రోడ్డులో వాహ నాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ లారీలకు లైసెన్సులు, రికా ర్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. పన్నులు వెంటనే చెల్లించాలన్నారు. టాక్స్ కట్టాలనుకునేవారు మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్లలో టాక్స్ రూపంలో పనులు కట్టవచ్చునని తెలిపారు. టాక్స్ లేకపోతే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజ ల సౌభాగ్యం కోసం కాంగ్రెస్ పార్టీకి పూర్వవై భవం తేవాల్సిన అవ సరం ఉందని ఆ పార్టీ ఇన్‌ఛార్జి ఎస్‌పిఎండి నజీర్ పిలుపునిచ్చారు. జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్ష ప్రమాణస్వీకారానికి అధిష్టాన పిలుపు మేరకు స్థానిక నాయకులు రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహ్మద్ రఫీతో కలిసి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నజీర్‌ను పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ ఎప్పుడూ గొప్ప ఆలోచనలే చేస్తుందన్నారు. పార్టీకి కార్యకర్తల, నాయకులకు కొదవలేదన్నారు. ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు

టిడిపిని ఆదరించండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వచ్చే ఎన్నికల్లో టిడిపి ఆదరించాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని వివేకానంద కాలనీలో సోమవారం ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మార్చి నెలాఖరులోగా 5లక్షల జగనన్న ఇళ్లు పూర్తి చేయాలని చెబు తున్నారన్నారు. ఈ ప్రాంతాల్లో కడుతున్న జగన్నన్న కాలనీల్లో పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. 10 శాతం కూడా బేస్ మట్టలు పూర్తి కాలేదన్నారు. ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలకు నీడ ఇవ్వలేని ప్రభుత్వం ఎందుకని 2024 ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, ఆవుల అరుణ్‌తేజ, గంగోటి నాగ మల్లయ్య, బత్తల వెంకటేష్, రామచంద్రుడు, రాజేష్, రాము, క్యాటరింగ్ శివ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, ప్రొద్దుటూరు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి శ్రీనివాసులు, పెన్నానగర్ మజీద్ పాల్గొన్నారు.

వ్యాయామం, యోగా ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి-ముద్దనూరు

మనిషికి శారీరక శ్రమ ఎంతో అవసరమని, వ్యాయామం, యోగా ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మేళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బడుగువారిపల్లె ప్రాథమిక పాఠశాలలో యోగా, ఆసనాలు, సైక్లింగ్‌పై విద్యార్థులకు శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శరీర దృఢత్వం కోసం యోగా, వ్యాయామం చేయాలన్నారు. మానసిక ప్రశాంతత కోసం ధ్యానం ఎంతో ఉపయుక్తమన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒలు మహదేవ, గణేష్, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్‌కుమార్ రెడ్డి

పాదయాత్రను విజయవంతం చేయండి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

టిడిపిజాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సోమవారం పతేగాడు పంచాయితీ నగిరిపల్లిలో నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్ట నష్టాలను తెలుసుకోవడానికి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. ఆయన పాదయాత్రకు మనమంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మొదటి వారంలో నియోజక వర్గంలోని కలికిరి, వాయల్పాడుకు చేరుకునే వరకు వెన్నంటే ఉండి విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సహకారం అందించాలని కోరారు. లోకేష్ పాదయాత్ర ముగిసేంత వరకు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసి పాదయాత్రను విజవంతం చేద్దామని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్, సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, వేంపల్లి అబ్దుల్‌ఖాదర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరి మృతి

ప్రజాశక్తి-పీలేరు



మృతి చెందిన వెంకటేష్

ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలైన సంఘటన పట్టణ శివారులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పీలేరు-మదనపల్లి జాతీయ రహదారిలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో సోమవారం చోటు చేసుకున్న ఘటనా వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భరత్(29) ద్విచక్ర వాహనంలో తిరుపతి నుంచి మదనపల్లికి బయలుదేరాడు. పీలేరు బాపూజీనగర్‌కు చెందిన వెంకటేష్(35) మరో మహిళతో కలిసి ద్విచక్ర వాహనంపై కలికిరి వైపు నుంచి పీలేరుకు వస్తున్నారు. వీరి వాహనాలు పీలేరు పట్టణ శివారులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. వెంకటేష్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. భరత్ తీవ్ర గాయాల పాలయ్యాడు. మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పీలేరు సిఐ మోహన్‌రెడ్డి, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్స అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తీసుకువచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు.

అనుమానాస్పద స్థితిలో మరొకరు...

నిమ్మనపల్లి: రాచవేటివారిపల్లి పంచాయతీ బొంతవారిపల్లి సమీపంలోని బిల్లిమేకలగుట్టలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ ఫాతిమా తెలిపిన వివరాల మేరకు... సోమవారం ఉదయం బొంత వారిపల్లి సమీపంలోని నూరు కుప్పల కొండ అటవీ ప్రాంతంలోని బిల్లి మేకలగుట్టలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు గొర్రెల కాపరులు గుర్తించి గ్రామ స్తులకు సమాచారం అందించారన్నారు. గ్రామస్తులు స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం అందించడంతో ఎస్ఐ ఫాతిమా సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహం బాగా కుళ్లిపోయి, పురుగులు పట్టడంతో గుర్తుపట్టడానికి ఇబ్బంది కలిగిందన్నారు. గ్రామస్తులను విచారించగా గుండ్లబురుజు హరిజనవాడకు చెందిన ఓ వ్యక్తి ఇటీవల నుండి కనబడలేదని సమాచారం అందడంతో, వారి కుటుంబ సభ్యులను పిలిపించగా వారు మృతదేహాన్ని పరిశీలించి రాచవేటివారిపల్లి పంచాయతీ గుండ్లబురుజు హరిజనవాడకు చెందిన చెక్కల.మల్లికార్జున (43)గా గుర్తించినట్లు తెలిపారు. మృతుని తల్లి గుర్రమ్మ, అన్న సుధాకర, భార్య కరుణ మృతదేహం మల్లికార్జున దిగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఇతను ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, కొన్నేళ్లుగా ఇతని మొదటి భార్య, కూతురు వేరుగా ఉండటం, పరిచయం ఉన్న మరొక మహిళ ఇటీవల చనిపోవడంతో మృతుడు మానసిక క్షోభకు గురై మతిస్థిమితాన్ని కోల్పోయాడని, కొంతకాలంగా మూర్ఛవ్యాధితోను బాధపడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపినట్లు చెప్పారు. ఇటీవల మదనపల్లి నుండి సొంత గ్రామంలోని తన తల్లి వద్ద స్నేహితులు అతనిని వదిలిపెట్టగా, వారం క్రితం ఇంటి నుంచి పారిపోయారని అన్నారు. అతని కోసం కుటుంబ సభ్యులు గాలిస్తుండగా సోమవారం బిల్లిమేకలగుట్టలో శవమై కనిపించారని తెలిపారు. అతని మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాన్ని వ్యక్తం చేయలేదన్నారు. మృతదేహానికి సంఘటనా స్థలంలోనే శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.



సంఘటనా స్థలంలో పరిశీలిస్తున్న ఎస్ఐ ఫాతిమా

9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-పీలేరు

ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్న వాహనంతో సహా 9 దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఆర్ఒ వెంకటరమణ తెలిపారు. చిత్తూరు-పీలేరు మార్గంలో ఎర్రచందరం అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి పులిచెర్ల మండలం, అశోక్ నగర్ కాలనీ వద్ద కాపుకాశామన్నారు. చిత్తూరు వైపు వెళుతున్న చెవరైట్ టవేరా వాహనాన్ని అనుమానంతో ఆపగా అది వేగంగా ముందుకు వెళ్లిపోయిందన్నారు. తాము ఆ వాహనాన్ని వెంబడించగా అందులోని డ్రైవర్, మరో వ్యక్తి వాహనాన్ని జ్యోతినగర్ సమీపంలో విడిచి పారిపోయారని పేర్కొన్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 265 కేజీల బరువున్న 9 ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయని, వాహనంతో సహా వాటిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, ముద్దాయిల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. ఈ దాడిలో తనతో పాటు తమ సిబ్బంది ప్రతాప్, కుప్పుస్వామి, ప్రభుతేజ, చరణ్, దేవేంద్ర పాల్గొన్నారని పేర్కొన్నారు.



పట్టుబడిన ఎర్రచందనం దుంగలు, వాహనంతో నిఘా విభాగం బృందం